ప్రభుత్వపరంగా బాధితులను ఆదుకుంటాం

ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

నెల్లూరు అర్బన్,జూన్20,ప్రభాతవార్త అగ్నిప్రమాదం జరిగిన సంఘటనా స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పరిశీలించి,ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే హుటాహుటిన కలెక్టర్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు.ప్రమాదం జరిగిన తీరును తెలుసుకుని,బాధితులతో మాట్లాడి వారిని ఓదార్చే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు రైల్వే స్టేషన్ సమీపంలోని బర్మాషెల్ గుంట ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదం సంభవించిందని,విషయం తెలుసిన వెంటనే అగ్నిమాపక,రెవెన్యూ,పోలీస్ యంత్రాంగం సహాయ చర్యలు చేపట్టిందని కలెక్టర్ చెప్పారు.దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగిన సమయంలో ఒక వికలాంగురాలు బయటకు రాలేక లోపలే ఉండిపోవడంతో మంటలు వ్యాపించి మృతి చెందడం చాలా బాధాకరమని,ఆ కుటుంబానికి ప్రభుత్వం తరుపున అన్ని విధాల అండగా నిలుస్తామని కలెక్టర్ చెప్పారు.14పూరి గుడిసెలు మంటలకు కాలిపోయాయని,బాధితులుఅందరికీ సహాయ కార్యక్రమాలు,నిత్యావసర సరుకులు తక్షణ సహాయంగా అందజేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితుందరిని ఆదుకుంటామని ఆయన చెప్పారు.

వేడుకగా సాయిబాబా మందిర వార్షికోత్సవం

సంగం జూన్ 20 ప్రభాతవార్త సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో శ్రీసాయిస్మరణ్ దేవస్థానం 5వవార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారికి కార్యక్రమాలు హారతులతో ప్రారంభమమైయ్యాయి. గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి కుటుంబసభ్యుల నేతృత్వంలో స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక హోమాలు,స్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేకంగా పూలంగిసేవ నిర్వహించారు.భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.మధ్యహ్నా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మానికి మండలం నుండి పలు గ్రామల నుండి ప్రజలు,నాయకులు వచ్చి స్వామి వారిని దర్శిం చుకున్నారు.

ఆగివున్న లారీని ఢీకొట్టిన మోటార్‌సైకిల్...ఇద్దరు మృతి

కావలి, జూన్ 20 ప్రభాతవార్త ఆగివున్న లారీని ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన కావలి మండలం అడవిరాజుపాళెం వద్ద ఎన్ హెచ్ 16పై ఆగివున్న లారీని ద్విచక్రవాహనం గురువారం ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. గుంటూరు లక్ష్మీనరసింహపురం అంకిరెడ్డిపాళెం వెంగళాయపాళెం గుడి వద్ద నివసిస్తున్న మేనకూరు పరమేశ్వరరావు(36) నెల్లూరుకు వెళ్లి తిరిగి గుంటూరుకు ద్విచక్రవాహనంపై వెళుతుండగా మార్గమధ్యంలోని అడవిరాజుపాళెం వద్ద ఆగివున్న లారీని ఢీకొట్టాడు. మోటార్‌సైకిల్‌పైన మరో వ్యక్తితో పాటు పరమేశ్వరరావు ఇద్దరు లారీ కిందకు పోయి తీవ్ర గాయాలపాలయ్యారు. అక్కడికక్కడే ఇద్దరు చనిపోయారు. సంఘటన ప్రదేశానికి కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావుగౌడ్ సిబ్బందితో వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ సియం జగన్‌ను కలిసిన కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

కావలి, జూన్ 20 ప్రభాతవార్త తాడేపల్లి నివాసంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇద్దరు కొద్దిసేపు ముచ్చటించుకున్నారు. జగన్‌కు కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి బంధువు కావడంతో మనసు విప్పి మాట్లాడుకున్నారు.

పురపాలక శాఖ మంత్రి పొంగూరును సత్కరించిన కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు

కావలి, జూన్ 20 ప్రభాతవార్త రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణను కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి ఘనంగా సత్క రించి శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలోని మంత్రి ఛాంబర్‌లో కలిసి దుశ్శాలువతో, పూల బొకెతో సత్కరించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రతి మను అందజేసి అభినందనలు తెలిపారు. మంత్రి పొంగూరుతో కొంతసేపు ముచ్చటించారు.

వైభవంగా సాయిబాబా గ్రామోత్సవం

సంగం జూన్ 20 ప్రభాతవార్త మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో సాయిబాబా గ్రామోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారిని సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించారు. గ్రామోత్సవంలో భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు.తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.ఈకార్యక్రమానికి ఉభయకర్తలు గా గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

నగరంలో భారీ అగ్నిప్రమాదం

14 ఇల్లు దగ్ధం దివ్యాంగ బాలిక మృతి స్పందించిన మంత్రి నారాయణ బాధితులకు ఆర్థిక సహాయం

నెల్లూరు క్రైం, జూన్ 20, ప్రభాతవార్త నెల్లూరు నగరంలోని రంగనాయకులపేట రైల్వే గేటు సమీపంలో ఉన్న బర్మా సెల్ గుంట ప్రాంతంలో గురువారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మధ్యాహ్నం సమయంలో ఒక ఇంట్లో ఏర్పడిన మంటలు బాధితులు తేరుకునే లేపే చట్టు పక్కల ప్రమాదంలో 14 ఇల్లు అందులోని సామాన్లు పూర్తిగా బుగ్గిపాలైంది. ఈ ప్రమాదంలో అందరిలా తప్పించుకోలేక 13 ఏళ్ల దివ్యాంగ బాలిక మంటల్లో చిక్కుకుని మరణించింది. ఈ సంఘటనతో బాలిక కుటుంబ సభ్యులతో పాటు స్థానికులకు సైతం విషాదంలో ముంచి వేసింది. మరికొందరు గాయాల పాలయ్యారు. అత్యంత నిరుపేదలు నివసిస్తున్న ఆ ప్రాంతంలో ఎక్కువగా పూరి గుడిసెలే ఉన్నాయి. అగ్ని ప్రమాదం ఎలా సంభవించిందనే పూర్తి ఆధారాలు అందలేదు. అయితే ఒక ఇంట్లో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ వల్లనే మంటలు వచ్చి ఇతర ఇళ్లకు ఉంచాయని అధికారులు ప్రాథమిక నివారణకు వచ్చారు. అయితే ఈ అగ్ని ప్రమాదంలో కొన్ని ఇళ్లలో ఉన్న గ్యాస్ సిలిండర్లు పేలాయని, ప్రమాదం మరింత పెరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అగ్ని ప్రమాద సంఘటన సమాచారం అందిన వవెంటనే జిల్లా అగ్ని మాపక సిబ్బంది, నవాబుపేట పోటీస్ స్టేషన్ సిఐ బాబి, ఇతర సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని తీవ్ర స్థాయిలో శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

– కట్టుబట్టలతో మిగిలిన బాధితులు ఈ అగ్ని ప్రమాద సంఘటనలో ఇళ్లతో పాటు ఇంట్లో ఉన్న ఇతర సామాన్లు, నగదు పూర్తిగా మంటల్లో కాలిపోయి బూడిదపడడంతో బాధితులు కట్టుబట్టలతో మిగలడం అత్యంత బాధాకరం. రోజు కూలీ పనులు చేసుకుని బతికే వారు ఇక్కడ గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. ఒక్కసారిగా ఎగిసి పడిన మంటల వలన ఇంట్లోని వస్తువులను బయటికి తీసుకొచ్చే సమయం లేక తమ కష్టార్జితం మంటలు బూడిదవుతుంటే విషాద వదనంతో నిలబడి చూస్తున్నారు తప్ప ఏమిచేయలేక పోయారు.

– మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి నెల్లూరు నగరంలో భారీ అగ్ని ప్రమాదంపై రాష్ట్ర పుర పాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో దివ్యాంగురాలు మృతి చెందడంపై నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల్ని అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. తక్షణ సహాయం కింద బాధితులకి తన సొంత నిధుల కింద ప్రతి ఇంటికి రూ. 15 వేలు అందచేస్తున్నట్లు నారాయణ ప్రకటించారు. చనిపోయిన దివ్యాంగురాలికి రూ. 50 వేలు అందజేశారు. సంఘటన గురించి తెలుసుకున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ హరి నారాయణలు ప్రమాద స్థలంకు చేరుకుని బాధితులను పరామర్శించారు. అనంతరం మంత్రి నారాయణ ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని అబ్దుల్ అజీజ్ బాధిత కుటుంబాలకు అందజేశారు. కలెక్టర్ హరినారాయణ మాట్లాడుతూ అగ్ని ప్రమాద సంఘటన బాధాకరమని, ఈ సంఘటనలో కోల్పోయిన వారికి, మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా త్వరలోనే తగిన సహాయం అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. బాధితులను పరామర్శించిన వారిలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, టిడిపి మహిళా నేత తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పిటిసి విజేత రెడ్డి, మామిడాల మధు, ఇక్బాల్, కువ్వారపు బాలాజీ, ప్రశాంత్ తదితరులు ఉన్నారు. అలాగే జనసేన నేత గునుకుల కిషోర్ ప్రమాద స్థలాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు.

ఆర్‌అండ్‌బి అతిథిగృహానికి మరమ్మత్తులు : కలెక్టర్

ఆత్మకూరు,జూన్20,ప్రభాతవార్త : ఆత్మకూరులోని రహదారులు, భవనాల శాఖకు సంబంధించిన ఆర్‌అండ్‌బి అతిథిగృహానికి మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులకు సూచించారు. గురువారం ఆయన ఆత్మకూరులోని ఆర్‌అండ్‌బి అతిథిగృహాన్ని ఆర్‌డిఒ మధులత, ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఆర్‌అండ్‌బి అతిథిగృహానికి ప్రహరీ, గదులకు సీలింగ్, పెయింటింగ్ ఇతర పెండింగ్ పనులను చేపట్టాలని సూచించారు. భవనం ఆరణలో ని చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆర్‌అండ్‌బి అతిథిగృహానికి అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చి భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. తొలుత ఆత్మకూరులోని నూతనంగా నిర్మించిన రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆర్‌డిఒ ఛాంబర్, సిబ్బంది విధులు నిర్వహిస్తున్న గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఒ మధులత, ఆర్‌అండ్‌బి ఇఇ మురళీకృష్ణ, డిఇ మదన్‌కుమార్ , ఎఇ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి

కోవూరు, జూన్20ప్రభాతవార్త : నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సార్వత్రిక ఎన్నికల సమీక్షా సమావేశానికి హాజరైన కోవూరు శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కె.రాజులు గురువారం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు షర్మిలను కలిసిపుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు.

దేవాదాయ శాఖ మంత్రి ఆనంను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే వంటేరు

కావలి, జూన్ 20 ప్రభాతవార్త దేవాదాయ శాఖా మాత్యులు ఆనం రామనారాయణరెడ్డిని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి ఘనంగా సత్కరించారు. గురువారం విజయవాడలోని ఆనం ఛాంబర్‌కు వెళ్లి దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేశారు. వెంకటేశ్వరస్వామి ప్రతిమ ను అందజేసి అభినందనలు తెలిపారు. వంటేరు ఆయనతో కూడా కొద్దిసేపు మాట్లాడారు.

ఉచిత విద్యను అందించటం సంతృప్తినిస్తుంది

నెల్లూరు,జూన్20 ప్రభాతవార్త–విద్య తమ విద్యాసంస్థల ద్వారా జిల్లాలోని వందలాదిమంది పేదవిద్యార్థులకు ఉచితంగా విద్యను అందించటం తనకెంతో సంతృప్తిని ఇచ్చిందని విపిఆర్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక విపిఆర్ విద్య పాఠశాలలో 2024–25 విద్యాసంవత్సరంలో పాఠశాలలో చేరిన విద్యార్థులకు కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు తమ విపిఆర్ విద్య ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు అంతర్జాతీప్రమాణాలతో ఉచిత విద్యను అందించటం తనకు, తన భర్త ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మిక్కిలి సంతోషాన్ని ఇచ్చిందన్నారు. పాఠశాల ఆవరణలోకి అడుగు పెట్టిన మరుక్షణం తమ ఒత్తిడి మొత్తం పోతుందన్నారు. ఇటీవల జరిగిన పది పరీక్షా ఫలితాల్లో తమ పాఠశాలలోని 30 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరు కాగా నూటికి నూరు శాతం ఉతీర్ణత సాధించటం జరిగిందని, అలాగే 27మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు వచ్చాయన్నారు. విద్యార్థులు క్రమశిణతో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుతారని, సూచించారు. విద్యార్థులను క్రమశిక్షణతో పెంచటంలో గురువులతోపాటూ తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం 6వ తరగతిలో నూతనంగా చేరిన విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బా ్యగులు, షూస్, యూనిపాం, ఇతర సామాగ్రితో ఉన్న కిట్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ,సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పవన్‌తో భేటి అయిన నారాయణ

నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – వైద్యం పవన్ కళ్యాణ్ డిప్యూటీ సిఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా అయన్ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నారాయణ విద్యా సంస్థల జిఎం విజయ భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పవన్ కళ్యాణ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి అంశాలపై చర్చించు కున్నారు. ప్రజలు ఎంతో అభిమానంతో నమ్మకంతో అత్యధిక మెజారిటీ ఇచ్చి కూటమి ప్రభుత్వం గెలిపించినందుకు గాను వారి రుణం తీర్చుకోవాల్సిన సమయం ఆసన్న మైందని ఇరువురు మాట్లాడుకున్నారు.

రెవెన్యూ చట్టాలపై మరింత అవగాహన చేసుకోవాలి

కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త : ప్రభుత్వ శాఖలో అత్యంత కీలకమైనది రెవెన్యూ శాఖ అని, ఇందులో పనిచేసే ప్రతి ఉద్యోగి నిరంతర విద్యార్థి లాగా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రిటైర్డ్ తహసీల్దార్ రామలింగేశ్వరరావు అన్నారు. కోవూరు లోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ డే కార్యక్రమం సందర్భంగా ఇటీవల కాలంలో పదవీ విరమణ చేసిన తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, తదితరులను సన్మానం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలనలో సైతం రెవెన్యూ శాఖనే ప్రభుత్వ పరిపాలనలో ఏకైక శాఖగా కొనసాగిందన్నారు. 1947 తర్వాత పరిపాలన సౌలభ్యం కొరకు రెవెన్యూ శాఖ నుంచి అనేక శాఖలు విడిబడ్డాయన్నారు. అయినప్పటికీ రెవెన్యూ శాఖ ప్రజలకు కీలకమైన విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందుతూనే ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో రెవెన్యూ శాఖకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. అటువంటి శాఖలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులు శాఖకు సంబంధించిన చట్టాలు ఇతర అంశాలపై పూర్తిగా అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విధి నిర్వహణలో అంకితభావం వృతినత పట్ల మరింత అవగాహన ప్రతి రెవెన్యూ ఉద్యోగికి అవసరం అన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన చట్టాలు, ఇతర అంశాలపై ప్రతి ఉద్యోగి అవగాహన చేసుకోవాలన్నారు. తహసీల్దార్ విజయశ్రీ మాట్లాడుతూ జూన్ 20వ తేదిన రెవెన్యూ డే దినోత్సవాన్ని నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా పౌరులకు అందించే సేవల్లో తమ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ముఖ్యంగా వరదలు, కరువు, కోవిడ్ లాంటి అత్యవసర పరిస్థితుల్లో రెవెన్యూ శాఖ ముందు వరుసలో నిలబడి పౌరులకు మెరుగైన సేవలు అందించిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రిటైర్డ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారాయణరావు , ఎలక్షన్ డిప్యూటీ హసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్‌లు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత తహసీల్దార్ రామలింగేశ్వరరావు, విశ్రాంత రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారాయణరావులను తహసీల్దార్ విజయశ్రీ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌వో చంద్రశేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణయ్య, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుధా, గ్రామ రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

కోవూరు, జూన్20ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఇటీవల పూర్వ ప్రాథమిక విద్యార్థి దశను పూర్తి చేసుకున్న చిన్నారులకు గురువారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి మాట్లాడుతూ తొలిసారిగా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న తల్లుల సమక్షంలో జరపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారని ఈసందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన చిన్నారుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు 1వ తరగతిలో చేర్చేందుకు అవసరమైన సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, అంగన్‌వాడీ కార్యకర్తలు మల్లీశ్వరి, ఉషా, లత, శ్రీలక్ష్మి, మంజుల, విజయ, తల్లులు, ఆయాలు ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు చిత్రపటాలు అందజేత

కోవూరు, జూన్20ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న మూడు సచివాలయాలతో పాటు తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ధాత్రి కన్‌స్ట్రక్షన్స్ అధినేత డి. శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చిత్రపటాలను సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వీరి చిత్రపటాలు ఉండేలా తమవంతుగా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు అంగీకరించిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విన్నకోట రాధాకృష్ణ, తిరుపతి రెడ్డి, ఎస్‌కే ఫిరోజ్, సూరిశెట్టి శ్రీనివాసులు, షఫీ, జి. మల్లికార్జున, వై. సాయి, తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలి

కోవూరు, జూన్20ప్రభాతవార్త : ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి పర్యావరణ పరిరక్షణ, తదితర అంశాలపై అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈవోపీఆర్డీ నాగూర్‌వలి అన్నారు. కోవూరు మండలం వేగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పరిసరాల పరిశుభ్రత , వ్యక్తిగత పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రతీర ప్రాంతాల్లో క్రమేపీ అడవులను, చెట్లను నరికివేయడం వలన పర్యావరణ పరిరక్షణకు విఘాతం ఏర్పడి సకాలంలో వర్షాలు కురవని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలనే ఆవశ్యకతపై అవగాహన చేసుకొని గ్రామాల్లో ప్రతి ఒక్కరికి ఈ విషయమై అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. కేవలం ఆశించిన మేర అడవులు లేకపోవడం వలన వర్షాలు సక్రమంగా కురవని పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా ప్రతి విద్యార్థి అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి అశోక్‌కుమార్ పలు సూచనలు చేశారు.

చిక్కీలకు మారిన కవర్

కోవూరు, జూన్20ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అనిన ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి చిక్కీలు పెట్టే కవర్ పూర్తిగా మారిపోయింది. గతంలో ప్రతి చిక్కీ అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో ఉండేలా ఏర్పాటు చేసి వాటిని విద్యార్థులకు అందించేవారు. ప్రస్తుతం ప్రభుత్వం మారిపోవడంతో పాత కవర్లకు స్వస్తి చెప్పి కేవలం ఎటువంటి బొమ్మలు లేకుండా ప్లాస్టిక్ కవర్‌లో చిక్కీలు ఏర్పాటు చేసి వాటిని పెట్టెలో పెట్టి గురువారం అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధిత ఏజెన్సీలు అందజేశారు.

ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ డే ఉత్సవాలు

నెల్లూరు అర్బన్,జూన్20,ప్రభాతవార్త : జూన్ 20న ప్రభుత్వం రెవెన్యూ దినోత్సవంగా ప్రకటించడంతో జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.బోర్డు ఆఫ్ రెవెన్యూని జూన్ 20 1876లో ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వం జూన్ 20న రెవెన్యూ దినోత్సవంగా ప్రకటిస్తూ జీవో జారీ చేయడంతోపాటు ఈ కార్యక్రమాన్ని జిల్లాలో డివిజన్లో,మండలాల్లో ఘనంగా నిర్వహించవలసిందిగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు అందించడం జరిగింది.నెల్లూరు జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ తరుపున ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముందస్తుగా జిల్లా కలెక్టర్ నుండి అనుమతి పొందిన రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు,డివిజన్‌ల స్థాయిలోను,మండలాల స్థాయిలోనూ ఘనంగా నిర్వహించారు.రెవెన్యూ శాఖలో విశిష్ట సేవలు అందించి పదవి విరమణ పొందిన ఎస్. రామలింగేశ్వరరావును అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ హరినారాయణన్ఐఏఎస్‌కి,జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ ఐఏఎస్‌కి,జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్.లవన్నకి జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులు అందరికీ,మండల తహశీల్దార్‌లకు కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెఇపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ అల్లంపాటి పెంచలరెడ్డి,జిల్లా కార్యదర్శి కె.డానియల్ పీటర్ రావ్,అసోసియేట్ ప్రెసిడెంట్ మురళి,అనిల్‌కుమార్ యాదవ్,సతీష్,జమీర్ బాషా,మహిళా నాయకులు సుప్రియ,శరణ్యతోపాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

కామాక్షితాయి సేవలో ఎంపి బాలసౌరి కుటుంబసభ్యులు

బుచ్చి జూన్ 20 ప్రభాతవార్త : పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీ మల్లికార్జు నస్వామి,కామాక్షితాయిని మచిలిపట్నం ఎంపి బాలసౌరి ఆయన సతీమణి భానుమతి దర్శించు కున్నారు. వీరిని జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమ ణ్యంనాయుడు దంపతులు, ఆలయ అర్చకులు ఆహ్వాని ంచారు. ఈ సందర్భంగా ఎంపి దంపతులు అమ్మవారి సన్నిధిలో నవావరణ పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జనసేన విజయోత్సవాన్ని ప్రజలు పండుగలా జరుపుకుంటున్నారు

నెల్లూరు,జూన్20 ప్రభాతవార్త-విద్య : జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం, తమ పార్టీ నూటికి నూరుశాతం విజయాన్ని సాధించటంతో రా ష్ట్రంలోని నియంత పాలనను అంతమెందింటచం జరిగిందని దీనిని రాష్ట్రంలోని ప్రజలందరూ పండుగా జరుగుపుకుంటూ స్వాగతి స్తున్నారని జనసేన పార్టీ జాతీయమీడియా ప్రతి నిది వేములపాటి అజయ్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక బివినగర్‌లోని నాగిశెట్టి మరళీకృష్ణ ఆధ్వర్యంలో జనసేన విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, శ్రీరామ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో ఇప ్పటి వరకు మరే ఇతర పార్టీలకు సాధ్యంకాని నూరుశాతం విజయాలు సాధించిన రికార్డును జనసేన సొంతం చేసుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఈ విజయాన్ని రాష్ట్ర ప్రజానీకం నరకాసుర వధ జరిగిన అనంతరం దీపావళిని పండుగను ఏవిధంగా జరుపుకుంటారో అదేవిధంగా ప్రస్తుతం జరుపుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో పార్టీ కోసం కష ్టపడిన వారికి మంచి గుర్తింపు దక్కనుందన్నారు. అలాగే జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలిసి కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి వేడుకలను చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన జనసేన నాయకులు

నెల్లూరు,జూన్20 ప్రభాతవార్త-విద్య : బర్మషాలగుంట ప్రాంతంలో అగ్ని ప్రమాదం సంభవించి14 కుటంబాలు నిరా శ్రయులు కాగా ఓ వికలాంగ మహిళ మృతువాత పడటం తమను తీవ్రంగా కలచి వేసిందని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తెలిపారు. గురువారం ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లిన ఆయన బాధితులతో మాట్లాడి మృతుని కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడటం నిరుపేద కుటుంబాలకు ఇలాంటి కష్టం దావటం విచారకరమన్నారు. సంఘటన జరిగిన వెంటనే అధికారులు తక్షణం స్పందిచి ప్రమాద తీవ్రతను తగ్గించటం జరిగిందన్నారు. అలాగే మంత్రి పొంగూరు నారాయణ ఆయన వంతుగా బాధిత కుటుంబానికి తక్షణ సాయం కింది ఒకో ¾ కుటుంబానికి రూ.15 వేల రూపాయాలు, మృతుని కుటుంబానికి రూ. 30వేల రూపాయాలను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ద్వారా అందించటం జరిగిందన్నారు. అలాగే సంఘటన స్థాలాన్ని వెంటనే వచ్చిన కలెక్టర్ హరి నారాయణన్ కూడా రెవెన్యూశాఖ తరపున మరో 8 వేల ఆర్థికసాయం, నిత్యావసరాలు అందించటం జరుగుతుందన్నారు. బాధితులను సేద తీరేందుకు మదరసాల్లో తాత్కాలిక బస ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ప్రమాద సమయంలో బాదితను కాపాడేందుకు ముందుకు వచ్చిన చంద్ర సేవలు అభినందనీయమని కొనియాడారు. మంత్రి నారాయణ మాట ప్రకారం బాధితులకు త్వరలోనే నూతన ఇళ్లను అందించేందుకు కృషిచేస్తామని, భవిష్యత్‌లో బాధితులకు అండగా తమ పార్టీ ఉంటుందని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదతరులు పాల్గొన్నారు.

బీసీజీ టీకాతో క్షయ వ్యాధి నివారణ

ఉదయగిరి,జూన్20,ప్రభాతవార్త : పట్టణ పరిధిలోని బీసీనగర్ కాలనీలో గురువారం బీసీజీ అడల్ట్ టీకాల కార్యక్రమాన్ని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యా యులకు,గ్రామ ప్రజలకు టీకాల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సంవత్సరంలోపు పిల్లలకు వేయడం జరుగుతుందన్నారు.క్షయ వ్యాధి నిర్యూలనే ధ్యేయంగా బీసీజీ టీకాలు పనిచేస్తాయన్నారు. 1-60 సంవత్సరాలు పైబడిన వారు అర్హులన్నారు.బీసీజీ టీకాలు తీసుకోవడం ఎటువంటి దుష్పరినామాలు ఉండవని ఆయన తెలిపారు.ప్రతి సోమవారం,గురువారం ఈ టీకాలు ఉచితంగా వేయబడునని తెలి పారు.ప్రతి ఒక్కరూ స్పందించి ఈ టీకాలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిబి యూనిట్ సూపర్వేజర్లు వెంకటేశ్వర్లు,మురళి,నూర్జహాన్,ప్రధానోపాధ్యాయులు ఎస్.కె అరాఫత్, ఉపాధ్యాయులు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

తప్పుదారి పట్టించిన వారికి షోకాజ్ నోటీస్‌తో సరి

చేజర్ల జూన్ 20 ప్రభాతవార్త : జిల్లా ఐసిడిఎస్ ప్రాజక్టు డైరక్టర్ తీరు చూస్తుంటే అయిన వారికి ఆకులలో, " కాని వారికి కంచాలలో " అన్న తీరుగా ఉందని జిల్లా వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. ఇందుకు గల కారణాలు లేకపోలేదు. చేజర్ల మండలం కొలపనాయుడు పల్లి గ్రామంలో సాక్షాత్తు ఇంచార్జి సూపర్ వైజర్‌గా ఆదూరుపల్లి సెక్టార్ పరిధిలో వై.సుబ్బరత్నమ్మ విధులు నిర్వహిస్తున్నది. 27.9.2023 తేదిన శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామి మినరల్స్ పేరున జిల్లా మైనింగ్ అదికారులు మైనింగ్ స్టాక్ పాయిం ట్‌ను నిబంధనలు ఉల్లంఘించి కేటాయించారు.ఈ విషయాన్ని గతరెండు రోజుల క్రితం పత్రికలలో వార్తలు వచ్చిన విషయం విదితమే దీంతో తేరుకున్న ఐసిడిఎస్ పిడి కంటి తుడుపు చర్యగా తూతూ మంత్రంగా ఇంచార్జి సూపర్ వైజర్‌కి గురువారం షోకాజ్ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం విశేషం. ఈ షోకాజ్ నోటీసులలో ఇంచార్జి సూపర్‌వైజర్‌గా తొలగిస్తు నోటీసులు అందజేశారు.గత15సంవత్సరాల నుండి ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటు ప్రభుత్వ జీతం పొందుతు మైనింగ్ స్టాక్ పాయింట్‌ను అక్రమంగా పొందిన ఇంచార్జి సూపర్‌వైజర్‌ను తొలగించడం పట్ల తీవ్రవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా అధికారులు, రాష్ట్ర అధికారులు విచారించి ఆమె పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మంత్రి ఆనంకి శుభాకాంక్షలు తెలిపిన పుట్టా

బుచ్చి జూన్ 20 ప్రభాతవార్త : దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమ ణ్యంనాయుడు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆనం రామనారా యణరెడ్డి లాంటి నాయకుడికి దేవాదాయశాఖ మంత్రి రావడం తో రాష్ట్రంలో దేవాలయాలన్ని ఎంతో అభివృద్ధి చెందుతాయని పుట్టా స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

నేను బడికి పోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నెల్లూరు టౌన్, జూన్ 20, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేను బడికి పోతా కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేయాలని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన్ పిలుపునిచ్చారు. గురువారం నెల్లూరు ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని స్నేహనగర్ ఏడబ్ల్యూసీఎస్ నందు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీడీ హాజరై సీడీపీఓ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు సలహాలు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్‌లోని 5 సంవత్సరాలు పూర్తయిన పిల్లలను ప్రాథమిక పాఠశాల నందు చేర్పించాలని, అలాగే 3 సంవత్సరాలు పూర్తయిన పిల్లలను అంగన్‌వాడీ "నేను బడికి పోతా" కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చుకోవడం జరిగిందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చుకోవడం జరిగిందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నూరుశాతం పిల్లలు అంగన్‌వాడీకి హాజరయ్యే విధంగా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఆయా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని బడి ఈడు పిల్లలను గుర్తించి తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యే విధంగా చొరువ తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేను బడికి పోతా కార్యక్రమం ద్వారా తల్లులలో అవగాహన కల్పించి 3సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డని అంగన్‌వాడీలో చేర్చుకోవాల్సిందిగా సూచించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించి బరువు, ఎత్తు, ఆరోగ్య స్థితిగతులను నమోదు చేయాలన్నారు. మలేరియా నిర్మూలన గురించి వివరిస్తూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు అర్బన్ సీడీపీఓ ఎం.అన్నపూర్ణ, సూపర్‌వైజర్ సుకన్య, ఏడబ్ల్యూడబ్ల్యూ ఎస్.దానమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

బుచ్చి జూన్ 20 ప్రభాతవార్త : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నారాయణపురంలోని ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ చీదరాల చెన్నయ్య మాట్లాడుతు భారతీయ షట్ దర్శనాలలో యోగా ఒకటని అన్నారు. మనిషి ఒత్తిడి తగ్గించి ఆనందకర జీవనానికి తోడ్పటు నందించే సనాతన భారతీయ జీవన విధానంలో భాగమైన యోగా విష్టతను తెలియ జేసేందుకు ప్రతి ఏటా ప్రపంచ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన కొన్ని యోగాసనాలు వేసి చిన్నారులకు చూపించి ,వారి చేత కూడా యోగాసనాలు వేయించారు.ఈ కార్యక్రమంలో టీచర్ కల్పన ,స్వీపర్ నాగమణి,గోవర్ధన్, గ్రామ యువత పాల్గొన్నారు.

జెండాదిబ్బ అంగన్‌వాడీ సెంటర్‌లో గ్రెడ్యుయేషన్‌డే

సంగం జూన్ 20 ప్రభాతవార్త : సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లో గ్రెడ్యూయేషన్‌డే నిర్వహిం చారు. ఆత్మకూరు సిడిపిఒ సునిలత సూపర్‌వైజర్ రమాదేవితో కలిసి పరిశీలించారు. సిడిపిఒ కొద్ది సేపు చిన్నారులతో ముచ్చటించారు. తల్లిదండ్రులు తప్పకుండా పిల్లల్ని అంగన్‌వాడీ సెంటర్లకు పంపించాలని ఆమె సూచించారు.అంగన్‌వాడీ టీచర్లకు ఆమె పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో టీచర్లు టి.లక్ష్మీ లావణ్య, లీలమ్మ, చెంచమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేటి నుండి గువ్వాడిలో సీతారాముల,చెన్నకేశవ స్వామి ఉత్సవాలు

వరికుంటపాడు,జూన్ 20,ప్రభాతవార్త : మండలంలోని గువ్వాడి గ్రామంలో వెలసియున్న శ్రీ సీతారాముల, చెన్నకేశవస్వామి ఉత్సవాలు శుక్రవారం జరుగనున్నాయని నిర్వహకులు తెలిపారు.తొలిరోజు వేద మంత్రోచ్చరణ ల శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం, గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని,22 న వసంతో త్సవం,పారువేట,అనంతరం రాత్రికి చెన్నకేశవ స్వామి తిరునాలలో భాగంగా పుల్లాయపల్లె, రేగులచెలక,కొండాపురం కొణతాలకు నిండుపూజ కార్యాక్రమము నిర్వహించి,గ్రామోత్సవం జరుగుతుందని,23 న పోతురాజుకు బోణం సమర్పించడం,చాపకుల్లా బంతి ,అనంతరం దీవెన బండారు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.భక్తుల సౌకర్యార్థం అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

ఎల్ ఆర్ అగ్రహారంలో పొలిటికల్ ఘర్షణ

జలదంకి,జూన్20,ప్రభాతవార్త:జలదంకి మండలం లింగరాజు అగ్రహారంలో గురువారం రాజకీయ ఘర్షణ చోటుచేసుకుంది.తెలుగుదేశంపార్టీవైకాపా కార్యకర్తల మద్య వాదోపవాదాలు జరిగి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు, టిడిపి కార్యకర్త మధవ అకారణంగ తనపై కర్రతోవిచక్షణారహితంగ మోదాడని వైసిపికి చెందిన గోపి ఆరోపిస్తుండగ,లేదు తమ పార్టీని తమను ఉద్దేశ్యపూర్వకంగ దూషించి రాళ్ళదాడికి యత్నించాడని గోపిపై టిడిపివారు ఆరోపణలు గుప్పిస్తున్నారు.ఈనేపద్యంలో విషయం పోలీసుల దృష్టికివచ్చింది ఎస్.ఐ ఆదిలక్ష్మి తన సిబ్బందితో గ్రామానికివెళ్ళి విచారణ చేపట్టారు.ఇరువర్గాలవారిని స్టేషన్‌కు పిలిపించింది.అయితే పోలీస్ స్టేషన్ ఆవరణలోనే ఇరువర్గాలవారు వాదనలకు దిగారు.దీంతోఎస్.ఐ వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది,గొడవతో సంబందంలేని వారు ఇక్కడికి ఎందుకొచ్చారని మండిపడ్డారు.ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు.కాగా పోలీసులు అదికారపక్షానికి కొమ్ముకాస్తు దెబ్బలు తిన్నవ్యక్తిని ఆసుపత్రికి పంపించకుండ స్టేషన్‌లోనే వుంచుకోవడం సరైన చర్యకాదని తప్పుపడుతున్నారు.అంతేకాకుండ వైకాపా నేతలపైకూడా కేసునమోదుచేసే ప్రయత్నాలు చేస్తున్నట్టు కొందరు ఆరోపిస్తున్నారు,అలాకాకుండ సమగ్రంగ విచారించి అవకతవకలు లేని చర్యలు తీసుకోవాలనివిజ్ఞప్తిచేస్తున్నారు.

ఆదాల సమాధానం చెప్పాలి

డిమాండ్ చేసిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త - వైద్యం

తమ పార్టీ ఓటమికి ఈవిఎం యంత్రాలే ప్రధాన కారణమని జగన్ అనడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సమయంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై

పురపాలక ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు

కావలి రూరల్, జూన్ 20 ప్రభాతవార్త : కావలి పాతవూరు పురపాలక ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి అధికారి షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో యోగా గురువు గోపాల్ శిక్షణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎన్‌సిసి క్యాడెట్స్‌కు గురువారం యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. ప్రతి రోజు యోగా చేయడం వల్ల మానసికంగా, శారీరకంగా ఆరోగ్యవంతంగా వుంటారని తెలిపారు. అంతేకాకుండా ఉత్సాహంగా వుంటూ ఏకాగ్రత, క్రమశిక్షణ వృద్ధి చెందుతుందని తెలిపారు.

ఘనంగా సక్షం సంస్థాపనా దినోత్సవం

కావలి రూరల్, జూన్ 20 ప్రభాతవార్త : అఖిల భారత దివ్యాంగుల సంస్థ సక్షం సంస్థాపనా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంలో సక్షం కావలి డివిజన్ కన్వీనర్ మంగళగిరి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆటల పోటీలలోని విజేతలకు ఎపిఎస్‌ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం దివ్యాంగ సోదరులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సక్షం జిల్లా ఉపాధ్యక్షులు కె.మాధవరెడ్డి, కార్యవర్గ సభ్యులు జి.తిరుపతిస్వామి, కావలి మండల కన్వీనర్ చెనికల భాస్కర్, మహిళా కన్వీనర్ మరియమ్మ, సభ్యులు అమరావతి, వెంగళరావు, నరసింహ, సుబ్బారావు, శ్రీనివాసులు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేత ద్రోణాదుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య

కావలి, జూన్ 20 ప్రభాతవార్త : కావలి పట్టణం 3వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ద్రోణాదుల వెంకట్రావు నివాసానికి గురువారం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వెళ్లి పరామర్శించారు. వెంకట్రావు కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకొని ఎమ్మెల్యే కావ్య టిడిపి నేతలతో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని కోరారు.

ఎమ్మెల్యేని కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

పొదలకూరు, జూన్ 20, ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ ఆదేశాను సారం సర్వేపల్లి నియోజకవర్గంలో ఉన్న ఎన్డీఏ కూటమి నఉండి అత్యధికంగా మెజారిటీ గెలుపొందిన ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని ఎంఆర్‌పిఎస్ కలిసారు. ఎంఆర్‌పిఎస్ సర్వేపల్లి నియోజకవర్గం ఉన్న మాదిగలా ఓటును మూన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు కష్టపడి పనిచేసే అత్యధికంగా మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఎంఆర్‌పిఎస్‌కి అండగా ఉంటానని నియోజకవర్గ అభివృద్ధికి ముందుకు తీసుకెళ్తామని ఎంఆర్‌పిఎస్ అందండగా ఉంటానని తెలిపారు. ఎంఆర్‌పిఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ నెల్లూరు జిల్లా నుండి సర్వేపల్లి నియోజకవర్గం నఉండి ఎంఆర్‌పిఎస్ ఎంఎస్పి తరపు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న అతిధి సంఖ్యలో ఉన్న మాదిగలు ఎక్కువ ఉన్న అతిధి సంఖ్యలో ఉన్న మాదిగలు ఎక్కువ ఉన్న సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో యువతకి ఎస్సి వర్గీకరణ లక్ష్యసాధనతోనే ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని గ్రామాలలో అభివృద్ధి చేయాలని నియోజకవర్గంలో ఉన్న మాదిగలు, అభివృద్ధి విషయాలను మాట్లాడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నఉండి ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మంద పెంచలయ్య మాదిగ, పాండిచ్చేరి కో ఇన్చార్జి తాళ్లూరు శేషయ్య మాదిగ, నియోజకవర్గ సీనియర్ నాయకులు కంటిపాలు చెంగయ్య మాదిగ, పొదలకూరు మండల నాయకులు మనోహర్ మాదిగ, నియోజకవర్గంలో ఉన్న కొంత మంది పెద్దలు కలిసారు.

బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం

నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – వైద్యం : నెల్లూరు నగరంలోని రంగనాయకుల పేట బర్మాషెల్ గుంటలో జరిగిన భారీ అగ్ని ప్రమాదం పై నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో 14 కుటుంబాలు నిరాశ్రయులు అవడం బాధించిందని చెప్పారు. ప్రమాదంలో ఓ దివ్యాంగురాలు మృతి చెందడం తనను కలచివేసిందని, తప్పకుండా ఆ కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే రాష్ట్రమంత్రి నారాయణతో కలిసి బాధితులను అన్నీ విధాలా ఆదుకుంటామని, ప్రభుత్వం అండగా నిలుస్తుం దని ఆయన ప్రకటించారు.

ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్య

వింజమూరు, జూన్20, ప్రభాతవార్త :అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆట ,పాటలతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందిస్తారని వింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి పద్మజాకుమారి పేర్కొన్నారు. గురువారం ఐసిడిఎస్ ప్రా జెక్ట్ పరిధిలోని వింజమూరు, కలిగిరి, కొండాపురం, జలదంకి మండలాల్లో అంగ న్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఆయా మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సూప ర్‌వైజర్లు ప్రజలకు బడి పట్ల అవగాహన కల్పిస్తూ 3సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చుకున్నారు. అలాగే 5సంవత్సరాలు నిండిన పిల్లలను ఆయా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించారు. వింజమూరు మండలం కాటేపల్లి అంగన్‌వాడీ కేంద్రం నుండి నలుగురు, కలిగిరి మండలం అయ్యపురెడ్డిపాళెం అంగన్‌వాడీ కేంద్రం నుండి 5మంది, ఇసకదామెర్ల అంగన్‌వాడీ కేంద్రం నుండి 6మంది , వెంకటరంగాపురం నుండి 8మంది , జలదంకి మండలం అన్నవరం ఎస్సీ కాలనీ నుండి 11 మందిని 1వ తరగతిలో చేర్పించారు. వీరికి ప్రీస్కూల్ సర్టిఫికేట్లను అందించారన్నారు. అందరూ తమ చిన్నా రులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని ప్రవేశపె ట్టిందని, బడిఈడు పిల్లలందరూ పాఠశాలలో చేరాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆయా అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు సత్కారం

కందుకూరు,జూన్ 20.ప్రభాతవార్త ః కందుకూరు ఎమ్మెల్యేగా ఘనవిజయం సాదించిన ఇంటూరి నాగేశ్వరరావు,సౌజన్య దంపతులను టిడిపి నేతలు ఉన్నం వీరాస్వామి,నలబోతుల మురళి,ఆద్వర్యంలో ఘనంగా సత్కరించారు.కనిగిరి రోడ్డులోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఇంటూరి దంపతులకు ఆలయ కమిటీ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అలయ ఆవరణలో ఉన్న వినాయకుడు, శివాలయం, అయ్యప్ప స్వామి, ఆంజనేయస్వామి ఆలయాలలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి స్వామి వారికి 1,111 కొబ్బరికాయలు కొట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు,మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు,గురుస్వామి కొత్తపల్లి సురేష్,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రూరల్ ఎమ్మెల్యేను సన్మానించిన పోలంరెడ్డి



కోవూరు, జూన్20ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాలు సాధించిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వారి సోదరుడు గిరిధర్‌రెడ్డిలను గురువారం కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్చంతో ప్రత్యేకంగా అభినందించారు. ఆ నియోజకవర్గంకు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు.

టీటీడీ చైర్మన్ పదవి యాదవులకే కేటాయించాలి

ఉలవపాడు, జూన్ 20, ప్రభాతవార్త : టీటీడీ చైర్మన్ పదవి యాదవులకు కేటాయించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించిన యాదవులకు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవిని కేటాయించాలని తిరుమలలో దేవుని మొదటి దర్శనం కూడా యాదవులకే అవకాశం ఉన్నందున చైర్మన్ పదవి కూడా యాదవులకే కేటాయించి యాదవ కులాన్ని గౌరవించాలని కోరారు. ఇప్పటి వరకు ఒక్క సారి కూడా తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా యాదవులకు అవకాశం లేదు. కనుక ఇప్పుడు యాదవులకు కేటాయించి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి విజ్ఞప్తి చేశారు. త్వరలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇటవల గెలిచిన యాదవ ప్రజాప్రతినిధులకు ఒంగోలులో ఘనంగా అభినందన సభ నిర్వహిస్తున్నట్లు మిరియం శ్రీనివాసులు తెలిపారు.

ప్రాథమిక విద్యను పరిరక్షించాలి



వరికుంటపాడు,జూన్ 20,ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రాథమిక విద్యను పరిరక్షించాలనీ ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.మాల్యాద్రి అన్నారు.గురువారం మండలంలోని విరువూరు,నార్తు కొండాయపాళెం, పెద్దిరెడ్డిపల్లి, తోటలచెరువుపల్లి, కొత్తపల్లి, ఇస్కపల్లి, కాంచెరువు, గువ్వాడి, టి.బోయమడుగుల గ్రామాల్లోని పాఠశాలలో ఎపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు అనేక సమస్యలు నెలకొని ఉన్నాయనీ వాటిని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం పరిష్కారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమములో ఎపిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు డి.బాలకృష్ణ,ఎం.జిలాని భాష,నేతలు కె.నాగేశ్వరరావు కె.మురళికృష్ణ,ఎన్ శ్రీనివాసులు,ఎం.తిరుపతయ్య,కె.ప్రకాశం,తదితరులు పాల్గొన్నారు.

బీసీజీ వ్యాక్సినేషన్ పరిశీలన

గుడ్లూరు, జూన్ 20, ప్రభాతవార్త : గుడ్లూరు పీహెచ్‌సీని రాష్ట్ర జాయింట్ డైరక్టర్ డాక్టర్ టి.రమేష్ తనిఖీ చేశారు. మండలంలోని గ్రామాల్లో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమం (షుగర్ వ్యాధిగ్రస్తులు, 60 సంవత్సరాలు వయసు దాటిన వారికి, టీబీ పేషెంట్స్ ఉన్న వారి సంబంధికులకు, 5సంవత్సరాలు క్రితం టీబీ పేషెంట్స్‌లకు, స్మోకింగ్ అలవాటు ఉన్న వారికి, బాడీ మాస్ ఇండెక్స్ 18 కన్నా తక్కువ ఉన్న వారికి) అమలు జరుగుతున్న విధానంపై సమీక్ష నిర్వహించారు. ఆగష్టు నెల 15వ తేదీ లోపల 100శాతం అచీవ్ చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. అనంతరం గుడ్లూరు- 1 సచివాలయంలో బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించారు.

వాకా శివకావమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

కావలి, జూన్ 20 ప్రభాతవార్త : కావలి పట్టణ పాతవూరుకు చెందిన వాకా శివకావమ్మ ఉత్తరక్రియలలో గురువారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆనం రామనారాయణ రెడ్డి

నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – వైద్యం : విజయవాడ సమీపంలోని గొల్లపూడి దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఉదయం వేద పండితుల ఆశీర్వచనాలతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుర్చీలో ఆశీసులై దస్త్రాలపై సంతకాలు చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. తొలుత వేణుగోపాల స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆనం రామనారాయణ రెడ్డికి దేవాదాయ శాఖ ముఖ్య అధికారులు, పలువురు ప్రముఖులు, నెల్లూరు జిల్లాకు చెందిన ముఖ్య నేతలు ఘన స్వాగతం పలికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

టిబి రహిత సమాజానికి కృషి

నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – వైద్యం : టిబి రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గురువారం అడల్ట్ బిసిజి వాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా స్టేట్ టిబి ఆఫీసర్ జాయింట్ డైరెక్టర్ టిబి డాక్టర్ టి.రమేష్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. పెంచలయ్య ఆధ్వర్యంలో అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్ర క్షయ నివారణాధికారి మాట్లాడుతూ ఎవరైతే ఆరు క్రైటీరియాలకు ఎలిజిబులిటీ ఉంటారో వారందరూ కూడా అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ వేసుకోవాలని చెప్పారు. మాచవరం గూడ్లూరు, మనుబోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్నటువంటి సచివాలయాలను ఆయన ఆకస్మికంగా పనిచేసి తనిఖీ చేసారు. తర్వాత నెల్లూరు, ఏసిఎస్ఆర్ మెడికల్ కాలేజీలో ఉన్నటువంటి ఎఆర్టి సెంటర్‌ని విజిట్ చేసి టీబి, హెచ్ఐవి జాయింట్ విసిట్స్‌ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా లెప్రసి ఎయిడ్స్ అండ్ టిబి ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కే ఖాదరవల్లి, ఏపి శాక్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, వారి సిబ్బంది, నెల్లూరు జిల్లా టిబి నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు రైతులకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం

కందుకూరు,జూన్ 20.ప్రభాతవార్త : కందు కూరు ప్రాంతంలో పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తోటి శాసనస భ్యులతో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగే శ్వరరావు తెలిపారు .గురు వారం ఉదయం పామూరు రోడ్డులోని 27 వ నెంబరు పొగా కు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్ళను ఆయన పరిశీలించారు.రైతులతో మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొగాకు రైతులకు అండగా ఉంటామని రైతుల సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కంపెనీ ప్రతినిధులు ధరల విషయంలో సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు. వేలం కేంద్రం సూపరిండెంట్ కార్యాలయంలో అధికారులు,కంపెనీ ప్రతినిధులు,రైతు ప్రతినిధులతో ఎమ్మెల్యే చర్చించారు.వ్యవసాయంలో కూలీల రేట్లు ఇతర ఖర్చులు భారీగా పెరిగాయని ఈ క్రమంలో కంపెనీ ప్రతినిధులు రైతులకు సహకరించాలని కోరారు.అనుమతులకు మించి పండించినా కర్నాటకలో అపరాధ రుసుం ఉండదని,మన రాష్ట్రంలో కూడా అలాగే రైతులకు మేలు జరిగేలా బోర్డు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు.పంట సాగు పరిమితి విషయంలో రైతులు పొగాకు బోర్డు సూచనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు.తెలుగు దేశం ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.చివరగా వేలం కేంద్రం సూపరిండెంట్ కె,రాజగోపాల్ ఆధ్వర్యంలో రైతులు,రైతు ప్రతినిధులు,కంపెనీ ప్రతినిధులు కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు.

హనుమంతసేవ ఉత్సవం లో దర్శనమిచ్చిన ఆత్మారాస్వామి

సంగం జూన్ 20 ప్రభాతవార్త సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో సీతా లక్ష్మణ సమేత ఆత్మరామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు హనుమంత సేవ ఉత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు.స్వామి వారిని సుగంధ పరిమళాలతో అలంకరించారు. ఉభయకర్తలుగా గున్నంరెడ్డి మీనమ్మ, స్పెసిఫిక్ ఎండోమెంట్, ఇందుపూరు రాఘవరెడ్డి బ్రదర్స్, మంగళపూడి బ్రదర్స్ వ్యవహరించారు. బ్రాహ్మణ కాక వారిచే కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

బీచ్‌లో స్నానానికి వెళ్లి విద్యార్థి మృతి

నెల్లూరు క్రైం, జూన్ 20, ప్రభాతవార్త మైపాడు సముద్ర తీరంలో స్నేహితులతో కలిసి విహారానికి వచ్చిన ఓ విద్యార్థి విగధ జీవిగా మారిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు వెంకటాచలం మండలం గూడ్లూరు వారి పాలెంకు చెందిన కృష్ణ గూడూరులోని ఆదిశంకర ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్నారు. గురువారం తన స్నేహితులతో కలిసి ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్‌కు వచ్చారు. అందరూ ఆహ్లాదంగా సముద్ర స్నానంచేస్తుండగా గోపి కృష్ణ అలల తాకిడికి గురై మునిగిపోయాడు. ఇది గమనించిన అతని స్నేహితులు కేకలు వేయడంతో స్థానికులు సముద్రంలోకి వెళ్లి బయటకు తీసుకువచ్చారు. కొన ఊపిరితో ఉన్న గోపికృష్ణను వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. సంఘటనపై హిందూపూర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న ఎమ్మెల్యేకు నేతలు అభినందనలు

కావలి, జూన్ 20 ప్రభాతవార్త : ప్రమాణస్వీకారం చేయనున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి గురువారం సాయంత్రం ఎన్డీఏ కూటమి నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కావలి ముసునూరులోని ఎమ్మెల్యే నివాసం నుంచి ప్రమాణస్వీకారం చేసేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే కావ్యను టిడిపి, బిజెపి, జనసేన నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి కావలి చరిత్రను తిరగరాసిన దగుమాటి వెంకట కృష్ణారెడ్డి శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నేతలు కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అబ్దుల్ అజీజ్‌ని కలిసిన కృష్ణయ్య

నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త - వైద్యం తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్‌ని గురువారం నగరంలోని హరనాథపురంలో ఉన్న అజీజ్ నివాసంలో మాజీ సిసి, టౌన్ ప్లానింగ్ కార్యదర్శి పోట్ల కృష్ణయ్య మర్యాదపూర్వకంగా ఆయనని కలిశారు. అజీజ్‌కి శాలువా కప్పి, పుష్పగుచ్చాన్ని అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.